
పాడేరులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్

ప్రగతి పరుగు

త్యాగధనుల స్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధి

- స్వాతంత్ర్య దినోత్సవాల్లో జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్
- 21,613 కుటుంబాలకు 763 మంది మార్గదర్శకులు ఎంపిక
- విజన్-2047 లక్ష్యాలు చేరుకునేందుకు చర్యలు
- తల్లికి వందనం ద్వారా 1,01,170 మంది విద్యార్థులు లబ్ధి
- 1,44, 222 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపు
- జల్ జీవన్ మిషన్‌లో ఇంటింటికీ కొళాయిలు
- 1,11,892 మందికి అటవీ హక్కు పత్రాలు


పాడేరులోని స్వాతంత్ర్య వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్


కొయ్యూరు ఆశ్రమ బాలుర మల్లకంభ ప్రదర్శన

పాడేరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): **ఎందరో త్యాగ ధనుల స్ఫూర్తితో జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేశ్‌కుమార్ అన్నారు. స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా పీ4 విధానాన్ని అమలు చేయడానికి జిల్లాలో 92,214 నిరుపేద కుటుంబాలను గుర్తించామని, వారికి సహాయం, ప్రోత్సాహం చేసేందుకు మార్గదర్శిల ఎంపిక ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే 21,613 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 763 మంది మార్గదర్శిలను గుర్తించామన్నారు. గిరిజన సంక్షేమ విద్యాశాఖ ఆధ్వర్యంలో 61 వేల 13 మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు.**

అలాగే పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు బాలికలకు గుత్తుల పుట్టులో, బాలురకు దిగువమోదాపుట్టులో సూపర్-50 పేరిట ప్రత్యేక తరగతులు నిర్వహించామని, టెన్త్‌లో వారంతా 400 పైబడిన మార్కులు సాధించి, చక్కని విద్యా సంస్థల్లో చేరారన్నారు. అలాగే జిల్లాలోని విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒకటి నుంచి టెన్త్ వరకు పాఠశాలలు, 10 కస్తూర్బా బాలికల విద్యాలయాలు కలిసి మొత్తం 2,974 విద్యాలయాల్లో లక్షా 77 వేల 133 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఆయా విద్యాలయాల్లోని విద్యార్థులకు విద్యా కిట్‌లతోపాటు 1 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 1,01,170 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధిచేకూరిందన్నారు. అన్ని విద్యాలయాల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారన్నారు. అలాగే జిల్లాలో 64 పీహెచ్‌సీలు, పాడేరులోని 200 పడకల ఆస్పత్రి, అరకులోయ, చింతపల్లిలో వంద పడకలు, ముంచంగిపుట్టులో 30 పడకల ఆస్పత్రుల్లో గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతి గర్భిణికి జననీ సురక్ష యోజన పథకంలో ప్రసవం జరిగిన గంటలోనే రూ.వెయ్యి ప్రోత్సాహకాన్ని అందిస్తున్నారన్నారు. జిల్లాలో రూ.11.41 కోట్లతో 327 హెక్టార్ల విస్తీర్ణంలో అవకాడో, లిచ్చి, పైనాపిల్, స్ట్రాబెర్రీ వంటి ఉద్యానవన పంటలను ప్రోత్సహిస్తున్నామన్నారు. అలాగే రూ.17 కోట్ల 58 లక్షలతో ఇతర ఉద్యాన తోటలు పెంపకం చేపట్టామన్నారు. అలాగే నేషనల్ బాంబూ మిషన్ సహకారంతో 124 హెక్టార్లలో రూ.37 లక్షలతో వెదురు సాగు విస్తరణ, రైతులకు శిక్షణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కాఫీ ప్రాజెక్టులో భాగంగా 16 వేల ఎకరాలలో కాఫీ తోటల విస్తరణ, 13 వేల ఎకరాల్లో పాత కాఫీతోటల పునరుద్ధరణ పనులు చేపట్టారన్నారు. చింతపల్లిలోని కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్‌లో 836 టన్నుల కాఫీ గింజలను పల్పింగ్ చేశారన్నారు. అలాగే పసుపు పథకంలో గిరిజన రైతులకు 922 మినీ బాయిలర్లు, 432 మినీ పాలిషర్లు అందించామన్నారు. పర్యాటకాభివృద్ధిలో భాగంగా రూ.90 లక్షలతో చాపరాయి జలపాతం వద్ద వివిధ పనులు చేశామన్నారు. అలాగే కొత్తపల్లి జలపాతాన్ని రూ.10 లక్షలతో, చెరువులవేనం వ్యూపాయింట్‌ను ఎంపీ లాడ్స్ నిధులు రూ.26.5 లక్షలతో అభివృద్ధి చేశామన్నారు.

సమరయోధుల ప్రస్తావన

ఉమ్మడి జిల్లాతో ఎంతో అనుబంధమున్న విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, కందాళ సుబ్రహ్మణ్యం తిలక్, తెన్నేటి విశ్వనాథం, దిగుమర్తి రామస్వామి, కేఎస్.గుప్త, ఆదివాసీ యోధులు గాం గంటందొర, గాం మల్లుదొర, బోనంగి పండుపడాల్, మర్రికామయ్య, పనసల లొద్దిపడాల్, తగ్గి వీరయ్యదొరలను కలెక్టర్ దినేశ్‌కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పిన్న వయస్సులోనే అల్లూరి సీతారామరాజు గిరిజనుల అండతో స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులతో చేసిన పోరాటాన్ని వివరించారు. ఆయన నడచిన నేలలో గిరిజనుల కోసం ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేసి, వారి కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు

మిషన్ పోషణ్‌లో భాగంగా ప్రభుత్వం ప్రతి నెలా బాలసంజీవిని పథకంలో రూ.2.5 కోట్లతో 8,695 మంది గర్భిణులకు, 9,020 బాలింతలకు, 47,819 మంది చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నామని కలెక్టర్ దినేశ్‌కుమార్ అన్నారు. జిల్లాలో ఉన్న 9 ప్రభుత్వ టింబర్ డిపోల్లో టేకు, వెదురు, ఇతర ఉత్పత్తుల వేలం ద్వారా ఏడాదిలో రూ.15.22 కోట్ల ఆదాయాన్ని ఖజానాకు జమ చేశామన్నారు. అలాగే 1,11,892 మంది గిరిజనులకు 80,134 హెక్టార్ల భూమికి అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. అలాగే ... మిగతా 6వ పేజీలో


స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు సత్కారం



ఫీడర్ అంబులెన్స్‌తో వైద్య ఆరోగ్య శాఖ శకటాలు

స్వల్పంగా తగ్గిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు

అనంతగిరిలో 29.9 డిగ్రీలు

పాడేరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): వాతావరణంలోని మార్పుల కారణంగా మన్యంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. దీంతో శుక్రవారం అనంతగిరిలో 29.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరులో 29.3, పాడేరులో 28.1, చింతపల్లిలో 27.7, డుంబ్రిగుడలో 27.1, హుకుంపేటలో 26.8, జీకేవీధిలో 26.7, అరకులోయలో 25.5, ముంచంగిపుట్టులో 25.0, పెదబయలులో 24.9, జి.మాడుగులలో 24.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.


భరతమాతగా దర్శనమిచ్చిన మహాలక్ష్మి దేవి

భరతమాతగా మహాలక్ష్మీదేవి

పాడేరురూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పాడేరులోని పూర్ణ పుష్కలాంబ అయ్యప్పస్వామి ఆలయంలో కొలువైన మహాలక్ష్మీదేవి స్వాతంత్ర్య దినోత్సవం, శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని వాసవీ క్లబ్ మహిళలు, భక్తులు 1,500 గాజులతో భరతమాతగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సుబ్బారావు మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణ, దేశ రక్షణ, పాడి పంటలు, దేశ సంపద పెరగాలని మహాలక్ష్మీ దేవిని భరతమాతగా భక్తులు అలంకరించినట్టు చెప్పారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త, వాసవీ క్లబ్ ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

హ్యాపీ జర్నీ!

జిల్లాలో అట్టహాసంగా 'స్త్రీశక్తి' పథకం ప్రారంభం


స్త్రీ శక్తి పథకం ప్రారంభ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

- మహిళలకు ఇకపై ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉచితం
- 5 రకాల బస్సుల్లో అవకాశం
- ఎక్కడినుంచి ఎక్కడికైనా, ఎంత దూరమైనా ప్రయాణం చేయవచ్చు
- ఉచిత ప్రయాణంతో మహిళలకు ఆర్థిక తోడ్పాటు
- ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్ దొన్నుదొర
- ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్

పాడేరురూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా పాడేరు ఆర్టీసీ డిపోలో పాడేరు-అరకులోయ ఉచిత బస్సు ప్రయాణాన్ని జీసీసీ చైర్మన్ కె.శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిల్లా కలెక్టర్‌లతో కలిసి లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీజియన్‌లో 1,779 బస్సులు ఉండగా.. మహిళల ఉచిత ప్రయాణాలకు 1,352 బస్సులను కేటాయించామన్నారు. బస్సులో ప్రయాణించినపుడు ఆధార్ కార్డు లేదా ఓటరు ఐడీ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించాలన్నారు. రాష్ట్రంలో ఐదు రకాల బస్సుల్లో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చునన్నారు. జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. స్త్రీశక్తి పథకంలో మహిళలందరూ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు గిరిజన ఉత్పత్తులను రవాణా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, జానపద కళాకారుల చైర్మన్ వంపూరి గంగులయ్య, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు డప్పోడి వెంకటరమణ, రొబ్బి రాము, వైస్ఎంపీపీ గంగపూజారి శివకుమార్, మహిళా నాయకులు బొర్రా విజయరాణి, డీవీ.కుమారి, కుమారి, సుబ్బలక్ష్మి, వరలక్ష్మి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు పి.రవికుమార్, ఆర్టీసీ డీఎం టి.ఉమామహేశ్వరరెడ్డి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఉచిత బస్సును ప్రారంభిస్తున్న ఆర్టీసీ విజయనగరం రీజియన్ చైర్మన్ దొన్నుదొర, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



ఉచిత ప్రయాణం ఆనందంగా ఉంది

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉంది. ఈ పథకంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం గిరిజన మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

- సోమెలి సత్యవతి, గడుగుపల్లి గ్రామం, హుకుంపేట మండలం



దుర్వినియోగం చేయవద్దు

ఉచిత బస్సు ప్రయాణాన్ని గిరిజన ప్రాంత మహిళలు దుర్వినియోగం చేయవద్దు. అవసర సమయంలోనే బస్సులు ఎక్కి ప్రభుత్వం అందించిన ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఘాట్‌లో కూడా ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వడాన్ని ఆనందం వ్యక్తం చేశారు.

- వంతాల జానకమ్మ, తాడిపుట్టు, హుకుంపేట మండలం

మన్యంలో 'స్త్రీశక్తి'కి రూట్ క్లియర్

- ఘాట్ మార్గాల్లోనూ ఉచిత ప్రయాణానికి గ్రీన్‌సిగ్నల్
- ఊపిరి పీల్చుకున్న గిరిమహిళలు, ఆర్టీసీ యంత్రాంగం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


స్త్రీశక్తికి ఘాట్ మార్గమే అడ్డంకి!

'ఆంధ్రజ్యోతి' కథనం క్లిప్పింగ్

(పాడేరు- ఆంధ్రజ్యోతి) మన్యంలోని స్త్రీశక్తి పథకం అమలుకు అడ్డంకిగా ఘాట్ మార్గం నిబంధనను ప్రభుత్వం సడలించింది. ఘాట్ మార్గాలన్నింటిలో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. మన్యంలో ఘాట్ మార్గాల నేపథ్యంలో కేవలం పాడేరు-అరకులోయ రూట్‌లో మాత్రమే ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ, ఇతర ప్రాంతాల్లో స్త్రీశక్తి పథకం అమలు చేయని పరిస్థితులపై ' స్త్రీశక్తికి ఘాట్ మార్గమే అడ్డంకి' శీర్షికన శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన ప్రత్యేక కథనానికి ప్రభుత్వం స్పందించింది. మన్యంలోని 36 రూట్‌లకు గానూ 35 రూట్‌లతో ఘాట్ మార్గం ఉంది. ఈక్రమంలో ఘాట్ మార్గంలోని బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించకపోతే గిరి మహిళలు పథకానికి దూరం కావడంతో పాటు ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనే కీలకాంశాలను ప్రస్తావించడంపై శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ పెద్దలు ఈ సమస్యపై చర్చించారు. మన్యంలోని అన్ని రూట్లలోనూ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గిరిజన మహిళలతో పాటు ఆర్టీసీ అధికారులు ఊపిరిపీల్చుకునారు. సూపర్ సిక్స్‌లోని ప్రతిష్ఠాత్మకమైన స్త్రీశక్తి పథకం మన్యం వ్యాప్తంగా అమలయ్యేలా ప్రభుత్వాన్ని కదిలించిన 'ఆంధ్రజ్యోతి'కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

లంబసింగి ఘాట్‌లో కూలిన భారీ వృక్షం


ఘాట్ రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు

- రెండు గంటల పాటు నిలిచిపోయిన రాకపోకలు

చింతపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం-చింతపల్లి ప్రధాన రహదారిలోని లంబసింగి ఘాట్‌లో శుక్రవారం భారీ వృక్షం రోడ్డుకడ్డంగా కూలిపోయింది. దీంతో రెండు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. నాలుగు రోజులుగా గిరిజన ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో శుక్రవారం ఉదయం ఆరున్నర గంటలకు లంబసింగి ఘాట్‌లో రహదారి అడ్డంగా భారీ వృక్షం కూలిపోయింది. దీంతో ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు, సమీప గ్రామ గిరిజనులు రెండు గంటలు శ్రమించి వృక్షాన్ని తొలగించారు. దీంతో ఎనిమిదన్నర గంటలకు రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. తెల్లవారుజామున ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అలాగే మైదాన ప్రాంతాల నుంచి చింతపల్లి పరిసర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు, వ్యక్తిగత వాహనాల్లో విధులకు హాజరయ్యేందుకు వచ్చే అధికారులు, ఉద్యోగులు రెండు గంటలు ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వచ్చింది. కాగా వర్షాల కారణంగా లంబసింగి ఘాట్ రోడ్డులో ప్రయాణించే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులు తెలిపారు.


లంబసింగి ఘాట్‌లో రహదారికి అడ్డంగా పడిపోయిన భారీ వృక్షం


కలెక్టరేట్‌లో జాతీయ జెండా వందనం చేస్తున్న ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీవో, జేసీ డాక్టర్.అభిషేక్ గౌడ


జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరిస్తున్న ఎస్పీ అమిత్ బర్దార్


రెడ్ క్రాస్ సొసైటీలో పతాకావిష్కరణ చేస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

పాడేరురూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం పాడేరులో శుక్రవారం 79వ స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎంజె అభిషేక్ గౌడ అల్లూరి విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరించారు. జేసీతో పాటు సహాయ కలెక్టర్ సాహిత్ చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. డీ ఆర్‌వో కె.పద్మలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ ఇన్‌చార్జ్ పీవో, జేసీ డాక్టర్ ఎంజె.అభిషేక్ గౌడ పతాకావిష్కరణ చేసి గౌరవవందనం చేశారు. ముందుగా ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న స్వా తంత్ర్య సమరయోధులు అ ల్లూరి సీతారామరాజు, గాంమల్లుదొర, భగవాన్ బిర్సాముండ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్, ఐటీడీఏ లోని అధికారులు శ్రీనివాస్ కుమార్, రాజశేఖర్, నాగేశ్వరరావు, సీతా రాం తదితరులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అమిత్ బర్ధర్ పతాకావిష్కరణ చేపట్టారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశా రు. ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వరరాజు పతాకావిష్కరణ చేసి క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులందించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యాయలం వద్ద సహాయ కలెక్టర్ కె.సాహిత్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు, కార్యదర్శి జి.గౌరీశంకరరావు, కోశాధికారి సూర్యారావు, బొర్రా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పాడేరు మేజర్ పంచాయతీ కా ర్యాలయంలో సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి పతాకాన్ని ఆవిష్కరించారు. సీఐ కార్యాలయం వద్ద సీఐ డి.దీనబంధు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ ఎల్.సురేశ్, ఎంపీడీవో కార్యాల యం వద్ద ఎంపీడీవో జె.తేజరతన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.చిట్టిబ్బాయి, ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ హేమలతాదేవి, కోర్టు, ఐసీడీఎస్ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, ఎన్‌ఆర్ ఈజీఎస్ కార్యాలయం, అటవీశాఖ కార్యాలయం, శాఖా గ్రంథాలయం, ఆర్టీసీ డిపో తదితరచోట్ల పతాకావిష్కణ చేపట్టారు. జీసీసీలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాడేరులోని పూర్ణ పుష్కలాంబ అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువైన మహాలక్ష్మి దేవినిస్వాతంత్ర్య దినోత్సవం, శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని వాసవీ క్లబ్ మహిళలు 1,500 గాజులతో భరత మాతగా అలంకరించారు.

చింతపల్లిలో ...

చింతపల్లి: స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, ఫారెస్టు డివిజన్ కార్యాలయంలో డీఎఫ్‌వో వైవీ నరసింహరావు, పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి. వినీత, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎ. ఆనందరావు, మండల పరిషత్‌లో ఎంపీపీ కోరాబు అనుషదేవి, జీసీసీ కార్యాలయంలో డీఎం బుక్కా వెంకటేశ్, ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. నీలవేణి, ఐసీడీఎస్ కార్యాలయంలో సూపరింటెండెంట్ శర్మ జెండా వందనం చేశారు. బాలికలు, బాలుర ఆశ్రమ పాఠశాల-1,2లో హెచ్‌ఎంలు బీఎస్‌ఎన్ పడాల్, సాగిన రామరాజుపడాల్, ఏపీఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామేశ్వరం, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ భారతి, జడ్పీ హైస్కూల్‌లో ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి, తాజంగి కేజీబీవీలో ప్రిన్సిపాల్ సుమమాధురి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దురియా పుష్పలత, పాత బస్‌స్టాండ్‌లో కాంగ్రెస్ నేత కంకిపాటి వీరన్నపడాల్ జెం డాను ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఏఎంసీ చైర్మన్ కిల్లో ఊర్మిళ, ఎంపీడీవో సీహెచ్. సీతామహాలక్ష్మి, ఎంఈవో పీవీవీవీ ప్రసాద్, ఎంఈవో-2 గెమ్మెలి బోడం నాయుడు, వీడీ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి: మండల పరిషత్ వద్ద ఎంపీపీ శెట్టి నీలవేణి, జడ్పీటీసీ గంగరాజు, సర్పంచ్ రూతు, రెవెన్యూ కార్యాలయం తహసీల్దార్ వీరభద్రచారి, గిరిజన బాలికల-2లోని హెచ్‌ఎం మంగమ్మ, కొత్తవలస బాలురు పాఠశాలలో హెచ్‌ఎం అప్పలస్వామి జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంఈవో కిల్లో బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో..


డుంబ్రిగుడలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ త్రివేణి


జీసీసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న శ్రావణ్‌కుమార్


సీలేరులో జెండాకు అసిస్టెంట్ కమాండెంట్ అశోక్ వందన సమర్పణ

డుంబ్రిగుడ: రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ త్రివేణి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పాపినాయుడు జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు.

ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ శాఖ స్టాల్


వేడుకల్లో ఏర్పాటు చేసిన పోలీస్‌శాఖ స్టాల్

పాడేరు: జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన స్టాళ్లను ఏర్పాటు చేయడం సహజం. కానీ, ఈసారి పోలీస్ శాఖ సైతం స్టాల్‌ను ఏర్పాటు చేయడం ప్రథమం. గిరిజన ప్రాంతాల్లో పోలీసు శాఖ అందిస్తున్న సేవలపై చిత్రాలు, వీడియోలతో పాటు, గంజాయి రహిత కార్యక్రమాలు, నేర నియంత్రణకు సీసీ కెమెరాలు, డ్రోన్, సాంకేతికత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

కొయ్యూరులో

కొయ్యూరు: ఎందరో త్యాగమూర్తుల త్యాగానికి ప్రతి ఫలంతో మనం స్వాత్యంత్య జీవనం సాగిస్తున్నామని ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఎంపీడీవో ప్రసాదరావు తహసీల్దారు ఎస్‌ఎల్‌వీ ప్రసాద్ తో పాటు పలువురు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంపీడీవో, తహసీల్దార్ కా ర్యాలయాల్లో నిర్వహించి మాట్లాడారు. మంప పోలీస్ స్టేషన్ల ఆవరణలో ఎస్‌ఐలు కిషోర్‌వర్మ, శంకరరావులతో కలసి సీఐ వెంకటరమణ పతాకావిష్కరణ చేశారు. రాజేంద్రపాలెం పీహెచ్‌సీలో వైద్యాధికారి హేమంత్, నడింపాలెం, బట్టపణుకుల సచివాయాల వద్ద కూటమి నేతలు సర్పంచ్‌లు, చిట్టింపాడులో జడ్పీటీసీ వారా నూకరాజు, చుట్టుబంధలో ఏఎంసీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, డౌనూరులో ఎంపీటీసీ బిడజాన అ ప్పారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంఈవో రాంబాబు, వైస్ ఎంపీపీలు అంబటి నూకాలమ్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నేతలు తోట దొరబాబు, సుమర్ల సాంబశివ, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

జీకేవీధిలో..

గూడెంకొత్తవీధి: స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దుర్గేశ్ కుమార్ రాయ్, సీఐ వర ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోయిన కుమారి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అన్నాజీరావు జెండా ఎగురవేశారు. ఏకలవ్య పాఠశాలలో ఎంపీ రమణ, బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం పల్లవి, ఐసీడీఎస్‌లో వలసమ్మ, పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ సుభద్ర పతాకావిష్కరణ చేశారు.

జడ్పీటీసీ మాజీ సభ్యురాలికి సత్కారం

చింతపల్లి: మావోయిస్టుల చేతిలో మృతి చెందిన దివంగత జడ్పీ వైస్ చైర్మన్ ఉగ్రంగి సోమలింగం భార్య, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు కల్యాణి సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి.వినీత, సీఐ ఎం. వినోద్ బాబు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సై లు వెంకటేశ్వర రావు, వెంకట రమణ పాల్గొన్నారు.


చింతపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనుషదేవి


అనంతగిరి తహసీల్దార్ కార్యాలయంలో...


కొయ్యూరులో..


జీకే వీధిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీఆర్‌పీఎఫ్, పోలీసు అధికారులు


జడ్పీటీసీ మాజీ సభ్యురాలు కల్యాణి సన్మానిస్తున్న సీఆర్‌పీఎఫ్ ఏసీ వినీత, సీఐ వినోద్‌బాబు

హుకుంపేట/ పెదబయలులో..

హుకుంపేట/పెదబయలు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కూడా రాజుబాబు, పోలీసు స్టేషన్‌లో సీఐ నాయుడు, ఆర్‌టీవో కార్యాయలంలో శ్రీధర్, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సౌజన్య, గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం జెండా ఎగరవేశారు. పిల్లలకు బహుమతులు అం దించారు. గిరిజన నృత్యం థింసాతో సందడి చేశారు. పెదబయలులో ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.


పాడేరు పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

సీలేరులో..

సీలేరు:స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అశోక్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకరరావు, జడ్పీ ఉన్నత పాఠశాలలో నాగ భూషణం, ఆశ్రమ పాఠశాలలో నాగశకుంతల, డీపీవీ పాఠశాలలో కిరణ్ కుమార్, ఏపీఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, చింతపల్లి క్యాంప్ యూపీ స్కూల్‌లో భగీరథి, పీహెచ్‌సీలో వైద్యాధికారి మస్తాన్ వల్లి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎస్సై రవీంద్ర పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల పరిషత్, రెవెన్యూ, తదితర ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, సీఆర్‌పీఎఫ్ బేస్ క్యాంప్, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీపీ ఎ.సీతమ్మ, ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి, తహసీల్దార్ శంకరరావు, ఎంఈవో కృష్ణమూర్తి , వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పాల్గొన్నారు.


హుకుంపేట మండల పరిషత్ కార్యాలయంలో


పెదబయలులో..


ముంచంగిపుట్టులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, అధికారులు

వీరుల త్యాగాలు మరువొద్దు

» ఆర్టీసీ జోన్ చైర్మన్ దొన్నుదొర


జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న దొన్నుదొర

అరకులోయ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సాధనలో అశువులు బాసిన త్యాగధనులకు మరువకూడదని టీడీపీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి, విజయనగరం ఆర్టీసీ జోన్ సియ్యారి దొన్నుదొర అన్నారు. రవ్వలగుడ గిరిజన సంక్షేమాశ్రమోన్నత బాలుర పాఠశాలలో హెచ్‌ఎం టి.నాగేశ్వరరావు జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ దాసుబాబు, ఎంఈవో త్రినాధరావు ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ 200 ఏళ్లపాటు దేశాన్ని దోచుకున్న బ్రిటీష్ పాలకులను తరిమికొట్టేందుకు అనేకమంది ప్రాణత్యాగం చేశారు. భగత్‌సింగ్, సుభాస్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి పోరాట యోధుల పోరాటాలనుప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అలాగే, విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. మండలంలోని టీడబ్ల్యూ ఆశ్రమోన్నత పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా చేపట్టారు. ఈ వేడుకల్లో టీడీపీ మండల అధ్యక్షుడు లకోయ్ మహాదేవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొరిబొరి లక్ష్మి, నాయకులు శెట్టి బాబూరావు, జనసేన నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రవ్వలగుడ పాఠశాలలో జాతీయ పతాకంతో విద్యార్థుల విన్యాసాలు

రహదారి అధ్వానంతో అవస్థలు

ముంచంగిపుట్టు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుమడ పంచాయతీ కేంద్రంలో ప్రధాన రహదారి నుంచి సచివాలయానికి వెళ్లే వరకు గల రహదారి అధ్వాన స్థితికి చేరడంతో ఈ ప్రాంతవాసులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొద్దిరోజులుగా కురుస్తు న్న వర్షాలకు ఈ రహదారి అస్తవస్తంగా మారింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే జనాలు అవస్థలు వర్ణనాతీతం. రేషన్ సరకులు తీసుకు వెళ్లేందుకు లబ్ధిదారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఇతర గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ మార్గం లో సీసీ రోడ్డు నిర్మించాలని పెసా కమిటీ ఉపాధ్యక్షులు ఎం. తిరుపతిపడాల్, కార్యదర్శి ఎం.బాలరాజు, కె.రమేశ్ ఆనందరాలుడిమాండ్ చేస్తున్నారు.


కుముడు మార్గంలో కాలినడకన నిత్యవసరాలు తీసుకువెళుతున్న దృశ్యం

కొండచిలువ హతం

కొయ్యూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చిలువ గురువారం రాత్రి రావణాపల్లి పంచాయతీ తోటలూరు గ్రామంలోకి చొరపడింది. దీన్ని గుర్తించిన గ్రామస్థులు నిలువరించేందుకు ప్ర య త్నించారు. అనంతరం అదృశ్యమైన ఆ కొండ చిలువ శుక్రవారం ఉదయం రావణాపల్లి బాలికల ఆశ్రమ పాఠశా ల దరి జాతీయ రహదారి పక్కన కదలలేని స్థితిలో నడుం భా గంలో గాయమై ప్రత్యక్షమైంది. దీంతో యువత ఆ పామును హతమార్చారు.


రావణాపల్లి ఆశ్రమ పాఠశాల వద్ద కొండచిలువ

ప్రగతి పరుగు

... 5వ పేజీ తరువాయి


తలారిసింగి బాలుర ఆత్మరక్షణ, దేశభక్తి ప్రదర్శన

జిల్లాలో ఉన్న ఏడు ఎకో టూరిజం కేంద్రాల్లో 81 మంది ఉపాధి పొందుతున్నారు. రానున్న నాలుగేళ్లలో కొత్త ఎకో టూరిజం కేంద్రాలు ఏర్పాటుకు రూ.10కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. రోడ్ల, భవనాల శాఖ ద్వారా అత్యవసర రోడ్ల మరమ్మతుల కింద రూ.247.2 లక్షలతో 24 పనులు మంజూరయ్యాయని, నాబార్డు నిధులు రూ.7 కోట్లతో 27 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గిరిజన ఉప ప్రణాళిక నిధులు రూ.39 కోట్ల 21 లక్షలతో 15 మరమ్మతు పనులు, రూ.49 కోట్ల 73 లక్షలతో 19 ప్రధాన రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశామన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా లక్షా 44 వేల 222 మంది రైతులకు అన్నదాత సుఖీభవలో భాగంగా రూ.7 వేలు చొప్పున జమ చేశామని, 90 శాతం రాయితీపై వరి, రాగులు, పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారన్నారు. సాగునీటి కల్పనలో భాగంగా 68 లక్షలతో 7 చెక్‌డ్యామ్‌లకు మరమ్మతులు చేపట్టామన్నారు. సమాచార వ్యవస్థ బలోపేతంలో భాగంగా బీఎస్‌ఎన్‌ఎల్, జియో, ఎయిర్‌టెల్ సంస్థలకు చెందిన 1,584 టవర్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. అలాగే జిల్లాలోని 2 లక్షల 56 వేల కుటుంబాలకు నిత్యావసర సరకులు, అర్హులైన గ్యాస్ లబ్ధిదారులకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రూ.626 కోట్లతో 7,185 పనులు చేపడుతూ ఇంటింటికీ కొళాయిల ద్వారా తాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 34 వేల 226 కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేశామని, అవి కాకుండా పీఎం ఆవాస యోజనలో మరో 17,111 ఇళ్లు మంజూరు కాగా అవన్నీ వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. అందుకు కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్‌బర్దార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ, సబ్‌కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డీఎఫ్‌వో పీవీ.సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన నేత వంపూరు గంగులయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బూసిపుట్టుకు ఆర్టీసీ బస్సు సర్వీసు


బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర

పాడేరురూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) మారుమూల మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన బూసిపుట్టు గ్రామానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసుతో పలు గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ ఎస్. దొన్నుదొర అన్నారు. ముంచంగిపుట్టు మండలం కుమడ పంచాయతీ కేంద్రం వరకు నడుస్తున్న ఆర్టీసీ బస్సును ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి బూసిపుట్టు వరకు పొడిగించారు. ఈ బస్సును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం టి.ఉమామహేశ్వరరెడ్డి, ఎస్పీ అమిత్ బర్దార్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జానపద కళాకారుల చైర్మన్ వంపూరి గంగులయ్య, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, నేతలు కొట్టగుళ్లి సుబ్బారావు, సీఐ డి.దీనబం ధు, ఎస్ఐ ఎల్.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం


రొంపుల ఘాట్ రోడ్డులో ప్రమాదానికి గురైన లారీ

కొయ్యూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సిమెంట్ కాం క్రీట్ మిషన్ (అజాక్స్ మిషన్) తో ఉన్న లారీ గురువారం అర్ధరాత్రి రొంపుల ఘాట్‌రోడ్డులో ప్రమాదానికి గురైంది. రోడ్డు దిగుతుండగా చినకాత్రగెడ్డ గ్రామ సమీపంలో ఇంజన్ నుంచి మంటలు చెలరేగటంతో లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన కాలువ నిర్మాణాలకు తీసిన గోతిలోకి దూసుకువెళ్లి తర్వాత కొండను ఢీకొట్టింది. అయితే, డ్రైవర్, క్లీనర్ లారీలోని నుంచి చాకచక్యంగా కిందకు దూకి ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకుని ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. అనంతరం లారీ క్యాబిన్ దిగువ ఇంజన్, లోపల భాగాలు పూర్తిగా మంటలకు ఆహుతయ్యాయి. అయితే, మంటలు ఆయిల్ ట్యాంక్‌కు విస్తరించక పోవటంతో పెను ప్రమాదం తప్పింది.

ఒంటిపాక గ్రామంలోసమస్యలతో సతమతం

హుకుంపేట ఆగస్టు 15 ఆంధ్రజ్యోతి: మండలంలోని రంగశీల పంచాయతీ ఒంటిపాక గ్రామంలో తాగునీటి సౌకర్యం, రోడ్డు సమస్య పరిష్కరించాలని పెసా కమిటీ అధ్యక్షుడు తమన్న డిమాండ్ చేశారు. గ్రా మంలో 150 కుటుంబాలు పలు సమస్యలతో సతమవుతున్నాయన్నారు. గత పదేళ్లనుంచి అధికారులకు సమస్యలపై వినతులు అందిస్తున్నా, సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామస్థులు సుదూరంలోని దూరంలో ఉన్న కలుషిత బావి నీరు వినియోగించు కుంటున్నారన్నారు. రోడ్డులేక ఇబ్బంది పడుతున్నారు.



పాడేరులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్



విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దార్, ఇతర అధికారులు



తలారిసింగి బాలుర ఆత్మరక్షణ, దేశభక్తి ప్రదర్శన



పాడేరు గురుకులం బాలికల దేశభక్తి ప్రదర్శన



ఏపీఈపీడీసీఎల్ శకటం ప్రదర్శన



డోలీ మోతల రహితంపై ఐటీడీఏ- పీఆర్ ఇంజనీర్ల ప్రదర్శన



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు గిడ్డి ఈశ్వరి, వంపూరు గంగులయ్య, బొర్రా విజయరాణి, తదితరులు



పాడేరులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ నుంచి ప్రశంసాపత్రాన్ని తీసుకుంటున్న ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌గౌడ, డీఎఫ్‌వో పీవీ.సందీప్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా, డీఆర్‌వో కె.పద్మలత, ఎస్‌డీసీ ఎంవీఎస్.లోకేశ్వరరావు, సమగ్ర శిక్ష ఏపీసీ స్వామినాయుడు, డీఆర్‌డీఏ పీడీ వి.మురళీ, టీడబ్ల్యూ డీడీ పి.క్రాంతికుమార్ (ఎడమ నుంచి కుడి వైపు)



పాడేరులో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ నుంచి ప్రశంసాపత్రాన్ని తీసుకుంటున్న ఎస్ఎంఐ ఈఈ ఆర్.రాజేశ్వరరావు, సమాచార శాఖ ఏపీవో పి.రాములు, ఫొటోగ్రాఫర్ గమ్ బహదూర్, జూనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి , టీడబ్ల్యూ పెదబయలు డీఈఈ ధ్రువకుమార్ , యోగా గురువు శ్రీనివాస్, గురుకుల ఉద్యోగి పీవీ.రమణ, పాడేరు సీఐ ధీనబంధు, వెటర్నరీ అసిస్టెంట్ పలాసి శ్రీను (ఎడమ నుంచి కుడి వైపు)

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు, శకటాలు

పాడేరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ ముఖ్యఅతిథి హోదాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసులు, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రసంగించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు చెందిన వారికి శాలువాలు కప్పి సత్కరించారు.

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవాల్లో గిరిజన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. తలారిసింగి ఆశ్రమ పాఠశాల బాలురు, పాడేరు కేజీబీవీ బాలికలు, లోచలిపుట్టు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అతిథుల మన్ననలు పొందాయి. అలాగే హుకుంపేట కేజీబీవీ బాలికలు, శ్రీనృత్యాంజలి మ్యూజిక్, డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు, తలారిసింగి ఆశ్రమ బాలుర కవాతు, కొయ్యూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మల్లకంభ విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

ప్రభుత్వ శాఖల శకటాలు, స్టాళ్ల ప్రదర్శన

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు, స్టాళ్ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, గృహ నిర్మాణం, ఏపీఈపీడీసీఎల్, వైద్యారోగ్య శాఖ, ప్రకృతి వ్యవసాయం, డీఆర్‌డీఏ, జీసీసీ, అగ్నిమాపక శాఖలు తమ శకటాలను ప్రదర్శించారు. అలాగే అటవీ శాఖ, కాఫీ బోర్డు, డీఆర్‌డీఏ, వైద్యారోగ్యశాఖ, గంజాయి నిర్మూలనపై పోలీస్, ఐసీడీఎస్, పట్టుపరిశ్రమ, జీసీసీ, జిల్లా ఆస్పత్రి, వీడీవీకే స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. అలాగే పోలీసు జాగిలాల ప్రదర్శన ఆకట్టుకుంది.

రోలుగుంట పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా బాబులునాయుడు బాధ్యతలు



చైర్‌పర్సన్ నాయుడును అభినందిస్తున్న నాయకులు

రోలుగుంట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రోలుగుంట పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా సుర్ల బాబులునాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాబులునాయుడుతో పాటు యర్రంశెట్టి వెంకటరమణ, బుంగా అప్పారావలను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన వారిని టీడీపీ మండల అధ్యక్షుడు పంచాడ చంద్ర ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అభినందించారు. పీఏసీఎస్‌ను అభివృద్ధి బాటలో నడిపిస్తామని, రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా బాబులునాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సుర్ల రామకృష్ణ, జి.చంద్రమౌళి, బి.రాజు, పి.శ్రీనివాసరావు, రెడ్డి నారాయణరావు, పి.బుల్లిబాబు, కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

నర్సీపట్నం హెచ్‌ఎంకు షోకాజ్

నర్సీపట్నం: స్థానిక జడ్పీహెచ్ స్కూల్ హెచ్‌ఎం రత్నంకు ఎంఈవో-2 నాగేంద్ర షోకాజ్ నోటీసు ఇచ్చారు. మధ్యాహ్నం భోజన పథకం గుడ్డు కూరలో చీమల మందు కలిపారన్న ప్రచారంపై సోమవారం పిల్లలను విచారణ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం



గూడెంకొత్తవీధిలో కార్మికులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు

గూడెంకొత్తవీధి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నాగమణి అన్నారు. గురువారం జీకేవీధిలో పారిశుధ్య కార్మికులకు స్థానిక సర్పంచ్ సుభద్ర నిత్యావసర సరకులు పంపిణీ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ సభ్యురాలు రీమల రాజేశ్వరి, జనసేన నాయకుడు గొర్లె వీరవెంకట్, బీజేపీ నాయకుడు పాల్, పంచాయతీ కార్యదర్శి బాలక్రిష్ణ పాల్గొన్నారు.

సీలేరులో..

సీలేరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల సేవలు విలువైనవని స్థానిక సర్పంచ్ దుర్గో అన్నారు. స్థానిక మేజర్ పంచాయతీలో శుక్రవారం పారిశుధ్య కార్మికులు అచ్చియమ్మ, పూర్ణలను పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి పరుశురామ్, ఉప సర్పంచ్ వల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల మోములో ఆనందం

పండుగలా స్త్రీ శక్తి పథకం ప్రారంభం

నర్సీపట్నం/చోడవరం/కె.కోటపాడు/మాడుగుల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉచిత ప్రయాణం బస్సు ఎక్కిన మహిళల మోములో ఆనందోత్సాహం వెల్లివిరిసింది. ఎన్నికల హామీలో భాగంగా సీఎం చంద్రబాబు స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం బస్సు పథకం ప్రవేశ పెట్టడం హర్షనీయమని వారు అభిప్రాయపడ్డారు. నర్సీపట్నంలో 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్, చోడవరంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, కె.కోట పాడులో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాడుగులలోఏఎంసీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించారు.

నర్సీపట్నంలో జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ గుర్తింపు కార్డు చూపించి విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ బస్సులో తొలి ఫ్రీ ఫెయిర్ టిక్కెట్‌ను తీసుకున్నారు. తర్వాత విశాఖపట్నం వెళ్లడానికి ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం, ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ఎమ్మెల్యే రాజుతో పాటు టీడీపీ నాయకులు కొంతమేర ప్రయాణించారు. అనంతరం కండక్టర్ మహిళకు ఇచ్చిన జీరో టికెట్‌ను ఎమ్మెల్యే అందించారు. మహిళలంతా ఈ పథకాన్ని స్వాగతిస్తూ నినాదాలు చేశారు.

కె.కోటపాడులో స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించిన అనంతరం, బస్సులో ప్రయాణికులకు మిఠాయిలు పంచి పెట్టారు. బస్‌లో చౌడువాడ వరకు టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే బండారు ప్రయాణం చేశారు.



బస్‌ను ప్రారంభిస్తున్న చోడవరం ఎమ్మెల్యే రాజు

అలాగే మాడుగుల బస్టాండ్ ఆవరణలో స్త్రీ శక్తి ఉచిత బస్సును ఏఎంసీ చైర్‌పర్సన్ పుప్పాల అప్పలరాజు ప్రారంభించారు. అనంతరం మహిళలు ఆధార్ కార్డు లేదా ఓటరు కార్డులను చూపి ఉచిత ప్రయాణం చేయవచ్చని మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

'బలపం రాళ్లగెడ్డ-లోతుగెడ్డ రహదారి నిర్మించాలి'



మాట్లాడుతున్న ఎంపీపీ అనుషదేవి, జడ్పీటీసీ సభ్యుడు బాలయ్య

చింతపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఒడిశా, ఆంధ్ర సరిహద్దులోని బలపం రాళ్లగెడ్డ-లోతుగెడ్డ ప్రధాన రహదారిని నిర్మించాలని ఎంపీపీ కోరాబు అనుషదేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ, బలపం రాళ్లగెడ్డ-లోతుగెడ్డ ప్రధాన రహదారిలో ఒడిశాకు చెందిన 30 గ్రామాలు, చింతపల్లి మండలం కుముసారి, బలపం పంచాయతీ పరిధిలో 56గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారన్నారు. భారీ గోతులతో అధ్వానంగా మారడంతో ఈ రహదారిలో సర్వీసు వాహనాలు ప్రయాణించడంలేదన్నారు. రాకపోకలకు సాగిస్తున్న ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. దీంతో గర్భిణులు, రోగులను అతికష్టంపై ఆస్పత్రులకు తరలించాల్సివస్తుందన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి బలపం రాళ్లగెడ్డకు తారు రోడ్డు నిర్మించాలన్నారు. గిరిజన సహకార సంస్థ మైదాన ప్రాంతం శెట్టిపల్లిలో నిర్మించతలపెట్టిన కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ చింతపల్లిలో ఏర్పాటు చేయాలన్నారు. చింతపల్లిలో ఐటీడీఏ, డెయిరీ ఫారానికి చెందిన సుమారు 1200ఎకరాల ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయన్నారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ మైదాన ప్రాంతంలో ఏర్పాటువల్ల గిరిజనులు ఉపాధి కోల్పోతారన్నారు. అధికారులు స్పందించకుంటే నిరాహార దీక్షలు చేపడతామన్నారు.

గిరిజన ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

» పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరన్నపడాల్



వైసీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన గిరిజనులకు ఆహ్వానం పలుకుతున్న వీరన్నపడాల్

చింతపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నట్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్నపడాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు లకే వెంకట రమణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. మండలంలోని బౌర్తి, పెండ్లిమామిడి గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు కాకరి నూకరాజు, గెమ్మెలి చిట్టిబాబు, కొర్ర అప్పారావు, గెమ్మెలి శివ, చంద్రశేఖర్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పాడేరు, అరకు నియోజక వర్గాల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సొంతం చేసుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు మరింత శ్రద్ధగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీసెల్ రాష్ట్ర చైర్మన్ రీమల నవభారత్, నాయకులు లకే వెంకట రమణ, గెమ్మెలి రామచంద్రరావు, సాగిన కృష్ణపడాల్, గోపీనాథ్, ఉల్లి రమణ, కొర్ర మోహన్, సతీశ్ పాల్గొన్నారు.

భారీ వర్షం.. జన జీవనం అస్తవ్యస్తం

అనంతగిరి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.. ఉదయం ఎండతీవ్రత ఉం డగా.. మధ్యాహ్నం నుంచి వాతావరణంలోని ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకుని సాయంత్రం భారీ వర్షం కురిసింది.. పంట పొలాలల్లో నీరు చేరడంతో రైతులకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముంచంగిపుట్టు ఏకధాటిగా..

ముంచంగిపుట్టు: మండల పరిధిలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రంలో జనసంచారం తగ్గుముఖం పట్టింది.

దీంతో వ్యాపార లావాదేవీలు సైతం ఆశించిన స్థాయిలో జరగడంలేదు. దినసరి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రహదారులు చిత్తడైపోయాయి. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్నాయి.



అనంతగిరిలో కురుస్తున్న వర్షం

జిల్లాలో 238 మంది ఉత్తమ సేవకులకు సత్కారం

ప్రశంసాపత్రాలు అందించిన కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్

పాడేరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 238 మంది అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ ప్రశంసాపత్రాలను అందించారు. వీరిలో 62 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ఉన్నారు. అఖిల భారత సర్వీసుల అధికారుల విభాగంలో జిల్లా ఎస్పీ అమిత్‌బర్దార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్‌గౌడ, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల పీవోలు కె.సింహాచలం, అపూర్వభరత్, పాడేరు సబ్‌కలెక్టర్ శౌర్యమన్‌పటేల్, జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.ధీరజ్, చింతూరు అడిషనల్(ఆపరేషన్స్) ఎస్పీ జగదీశ్ అడహళ్లి, చింతూరు, చింతపల్లి ఏఎస్పీలు పంకజ్‌కుమార్ మీనా, నవజ్యోతిమిశ్రా, పాడేరు, రంపచోడవరం, చింతూరు డీఎఫ్‌వోలు పీవీ.సందీప్‌రెడ్డి, రవీంద్రధర్మ, ఎం.బబితా, అసిస్టెంట్ కలెక్టర్ కె.చిరంజీవి నాగ వెంకటసాహిత్, జిల్లా అధికారులు డీఆర్‌వో కె.పద్మలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్.లోకేశ్వరరావు, రంపచోడవరం ఎస్‌డీసీ అంబేడ్కర్, ఎటపాక ఎస్‌డీసీ బాలకృష్ణారెడ్డి, పాడేరు డీఎస్పీ సహబాజ్‌అహ్మద్, డీఆర్‌డీఏ పీడీ వి.మురళీ, కాఫీ బోర్డు ఎస్ఎల్‌వో కె.రమేశ్, జిల్లా సహకార అధికారి ఎంవీ.రామకృష్ణరాజు, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీబాయి, డ్వామా పీడీ విద్యాసాగర్, సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ వీఏ.స్వామినాయుడు, జిల్లా అగ్నిమాపక అధికారి లక్ష్మణస్వామి, జిల్లా మలేరియా అధికారి తులసీ, జిల్లా ఉద్యానవనాధికారి కె.బాలకర్ణ, చిన్ననీటి పారుదల శాఖ ఈఈ ఆర్.రాజేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఈఈ కె.శ్రీనివాసరావు, జిల్లా రిజిస్ట్రార్ జి.బాలకృష్ణ, జిల్లా సర్వే అధికారి కె.దేవేంద్రుడు, పాడేరు, రంపచోడవరం టీబ్ల్యూ డీడీలు పి.కాంత్రికుమార్, రుక్మంగదయ్య, కొయ్యూరు డిప్యూటీ తహశీల్దార్ వి.కుమార స్వామి, సమాచార శాఖ ఏపీవో పి.రాములు, ఫొటోగ్రాఫర్ జి.బహదూర్, జూనియర్ అసిస్టెంట్ కె.సంధ్యారాణి, చింతపల్లి ఏటీడబ్ల్యూవో బి.జయనాగలక్ష్మీ, ఎస్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి.గౌరిశంకరరావు, పాడేరు హౌసింగ్ డీఈఈ వి.రాజబాబు, యోగ గురు ఎం.శ్రీనివాస్, అమత్య ఎన్‌జీవో ప్రెసిడెంట్ మురళీ, వెలుగ ఏపీఎం వీఎస్.ప్రసాద్, పట్టుపరిశ్రమాధికారి జి.సన్యాసిరావు, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పెదబయలు డీఈఈ కె.ధ్రువకుమార్, పాడేరు ఏఈఈ బి.దుర్గాప్రసాద్, ఏపీఐఐసీ జూనియర్ మేనేజర్ కె.శ్రీనివాసరావు, లీగల్ కన్సల్‌టెంట్ పీడీఎస్.పవన్ కుమార్, కలెక్టర్ సీసీ కరీమ్‌బాషా, డిప్యూటీ తహశీల్దార్ ఎం.సత్యవెంకటేశ్, అలాగే వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ దినేశ్‌కుమార్ ప్రశంసాపత్రాలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్‌బర్దార్ జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే.అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డీఎఫ్‌వో, పీవీ.సందీప్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్.లోకేశ్వరరావు, సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ స్వామినాయుడు, డీఆర్‌డీఏ పీడీ వి.మురళీ, డీపీఆర్‌వో బాల్మానిసింగ్, ఏపీవో పి.రాములు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన నేత వంపూరు గంగులయ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ ప్రమాదంలో నాతవరం వాసి మృతి

నాతవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ వద్ద శుక్రవారం రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో నాతవరం మండలం గునుపూడి గ్రామానికి చెందిన పైల కుసరాజు (25) మృతి చెందారు. కుసరాజు హైదరాబాదులో డ్రోన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లి, తిరిగి హైదరాబాద్ వస్తుండగా జరిగిన ఈ ప్రమాదంలో ఆయన మరణించారు. కుసరాజు తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆయన మృతి వార్త తెలియగానే గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.